## కుందన్ సిల్వర్ జ్యువలరీ షాప్ ప్రారంభించిన....

## ఎంపీ బైరెడ్డి శబరి, యువ నాయకులు ఎన్ఎండి ఫయాజ్



నంద్యాల రిపోర్టర్ / మోహన్ (శుభోదయం న్యూస్ ): స్థానిక పద్మావతి నగర్ లో న్యూక్లియస్ జూనియర్ కాలేజీ ఎదురుగా నూతనంగా నూనెపల్లె మాజీ కౌన్సిలర్ మంచాల విజయభాస్కర్ రెడ్డి అల్లుడు గూడ అమర్నాథ రెడ్డి ఏర్పాటు చేసిన కుందన్ సిల్వర్ జ్యువలరీ షాప్ ను నంద్యాల ఎంపీ బైరెడ్డి శబరి , టిడిపి రాష్ట్ర యువనాయకులు ఎన్ఎండి ఫయాజ్ , మార్క్ ఫెడ్ డైరెక్టర్ తాతిరెడ్డి తులసి రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరై ప్రారంభించారు .. అనంతరం వారు మాట్లాడుతూ సిల్వర్ జ్యువలరీలో తక్కువ ధర కి నాణ్యతతో కూడిన జ్యువలరీ ఇక్కడ లభిస్తుందని .. మంచి మంచి డిజైన్స్ కోసం కర్నూలు హైదరాబాద్ కు వెళ్లాల్సిన అవసరం లేదని అలాంటి డిజైన్స్ నంద్యాలలో కూడా కుందన్ సిల్వర్ జ్యువలరీలో లభించును అని ఈ అవకాశాన్ని నంద్యాల పట్టణ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు రాంపల్లె రామిరెడ్డి , కేవల్ దీపక్ రెడ్డి , మంచాల అవినాష్ రెడ్డి , అశోక్ , చాంద్ రెబల్ తదితరులు పాల్గొన్నారు.

## టంగుటూరులో యూనియన్ బ్యాంక్ సేవలు ప్రారంభం










టంగుటూరు మండల రిపోర్టర్ వెంకటేశ్వర్లు టి (శుభోదయం న్యూస్) : టంగుటూరు ట్రంక్ రోడ్ లోని లక్ష్మి సాయి ఫర్నిచర్ ప్రక్కనగల ప్రాంగణంలోని నూతన భవనంలో టంగుటూరు యూనియన్ బ్యాంక్ సేవలను బుధవారం ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా యూనియన్ బ్యాంక్ డిప్యూటీ రీజనల్ హెడ్ బి శ్రీనివాసరావు ఎఐబిఓసీ జనరల్ సెక్రెటరీ ఎస్ రాజేష్ కన్నా ముఖ్య అతిథులుగా విచ్చేసి యూనియన్ బ్యాంక్ బ్రాంచ్ ని ప్రారంభించడం చేయడం జరిగింది. తదనంతరం రీజినల్ హెడ్ వి రవికుమార్ సభాధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో యూనియన్ బ్యాంక్ డిప్యూటీ రీజినల్ హెడ్ బి శ్రీనివాసరావు మాట్లాడుతూ గత 53 సంవత్సరాల నుండి టంగుటూరు బ్యాంక్ సేవలు అందిస్తున్నామని తమ బ్యాంకు టర్నోవర్ 250 కోట్లు దాటిందని దీన్ని మరింత అభివృద్ధిలో ముందుకు వెళ్లాలంటే విలువైన ఖాతాదారుల అవసరమన్నారు. భవిష్యత్తులో దీన్ని 350 కోట్లు చేయాలన్నది తమ లక్ష్యం అన్నారు. ఇన్ని సంవత్సరాల తమ బ్యాంకుకు తోడ్పాటును అందించిన టంగుటూరు పరిసర ప్రాంతాల తమ ఖాతాదారులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నామన్నారు. ఇది ఇలా ఉండగా యూనియన్ బ్యాంకు ఖాతాదారులకు అందించే సేవలు గురించి తెలియజేస్తూ యూనియన్ అగ్రి లోన్ యూనియన్ కృషి కామధేను గోల్డ్ లోన్ 40 లక్షల వరకు ఎడ్యుకేషన్ లోన్ తదితర చిన్న మధ్య తరగతి లోన్లను కస్టమర్లకు అందిస్తున్నామన్నారు. ఖాతాదారులు ఈ అవకాశాలను వినియోగించుకోవాలన్నారు. ఏఐబిఓసి జనరల్ సెక్రెటరీ ఎస్ రాజేష్ కన్నా మాట్లాడుతూ ఒంగోలు యూనియన్ బ్యాంక్ తర్వాత అంతే మొత్తంలో పోటాపోటీగా బిజినెస్ ఇస్తున్న బ్రాంచ్ టంగుటూరు బ్రాంచ్ అన్నారు. ఈ క్రమంలో టంగుటూరు వాస్తవ్యుల సహాయ సహకారాలు బ్యాంకుకు ఉండబట్టే ఇది సాధ్యమైందని ఈ క్రమంలో తమ బ్రాంచ్ తరపున ప్రత్యేక అభినందనలు తెలుపుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో రీజనల్ హెడ్ వి రవి కుమార్ స్థానిక యూనియన్ బ్యాంక్ చీఫ్ మేనేజర్ సిహెచ్ శ్రీనివాసరావు స్థానిక యు బి ఖాతాదారులు కామని విజయ్ కుమార్ చెంచురామయ్య వెంకటేశ్వర్లు నాగేశ్వరావు తదితరులు బ్యాంక్ సిబ్బంది ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది.

## రిస్క్ చేస్తున్న నాని.. ఆ ఆడియన్స్‌కి దూరమయ్యే ఛాన్స్ ఉందా?



ఎలాంటి బ్యాక్ గ్రౌండ్ లేకుండా ఇండస్ట్రీలోకి అడుగుపెట్టి తన టాలెంట్‌తో మంచి పేరు ప్రఖ్యాతలు సంపాదించుకున్నారు నాని. అతనిని చూస్తే మన పక్కింటి కుర్రాడు అనే ఫీలింగ్ అందరికి కలుగుతుంది. ఎలాంటి బ్యాక్ గ్రౌండ్ లేకుండా ఇండస్ట్రీలోకి అడుగుపెట్టి తన టాలెంట్‌తో మంచి పేరు ప్రఖ్యాతలు సంపాదించుకున్నారు నాని. అతనిని చూస్తే మన పక్కింటి కుర్రాడు అనే ఫీలింగ్ అందరికి కలుగుతుంది. న్యాచురల్ యాక్టింగ్‌తో న్యాచురల్ స్టార్ అనే బిరుదుని కూడా అంది పుచ్చుకున్నారు నాని. అయితే నానికి ఫ్యామిలీ ఆడియన్స్ నుండి టీనేజర్స్ వరకు మంచి ఫాలోయింగ్ ఉంది. ఆయన నటనని, సినిమాలని ప్రతి ఒక్కరు పిచ్చిగా ఎంజాయ్ చేస్తూ ఉంటారు. నాని సినిమా అంటే మినిమం గ్యారెంటీ ఉంటుంది. నాని సినిమా ఏదైనా సరే టాక్ తో సంబంధం లేకుండా ఫస్ట్ డే చూడటానికి తెగ ఇంట్రెస్ట్ చూపిస్తుంటారుఈగ నుండి మొదలుకొని సరిపోదా శనివారం వరకు నాని విభిన్న కథా చిత్రాలతో ప్రేక్షకులని అలరించాడు. అయితే నాని ఇప్పటి వరకు చేసిన ప్రతి చిత్రంలో కూడా ఎంతో కొంత ఫ్యామిలీ టచ్ ఉంటుంది. ఇప్పుడు వాటికి భిన్నంగా నాని ట్రై చేస్తున్నాడు. నాని ఇప్పుడు చేస్తున్న హిట్ 3, ది ప్యారడైజ్ చిత్రాలు చూస్తుంటే నాని ఫ్యామిలీ ఆడియన్స్‌తో పాటు కొంత యూత్ ఆడియన్స్‌ని కూడా దూరం చేసుకునే అవకాశాలు కనిపిస్తున్నాయి. హిట్-3 ట్రైలర్ రిలీజ్ అయ్యాక నానినే నా పిల్లాడిని ఈ మూవీకి తీసుకెళ్లనని చెప్పాడు. ఇన్‌డైరెక్ట్‌గా క్లాస్ ఆడియన్స్, ఫ్యామిలీ ఆడియన్స్, పిల్లలు రావొద్దని చెప్పుకొచ్చాడు.ఇక ప్యారడైజ్ లో కూడా వయొలెన్స్ ఎక్కువ ఉండే సూచనలు కనిపిస్తున్నాయి. ఇప్పటికే ప్యారడైజ్ నుంచి రిలీజయిన గ్లింప్స్ లో ఓ బూతు పదాన్ని హైలెట్ చేయడం చర్చగా మారింది.అయితే నానినే ఫ్యామిలీ ఆడియన్స్‌ని థియేటర్‌కి రావొద్దని డైరెక్ట్‌గా చెప్పడంతో ఎందుకు వారిని దూరం చేసుకుంటున్నాడు అని ఫ్యాన్స్ తలలు పట్టుకుంటున్నారు. నాని వంద కోట్ల హీరోగా మారాడంటే దాని వెనక ఫ్యామిలీ ఆడియన్స్ సపోర్ట్ తప్పక ఉంటుంది. మాస్ ఇమేజ్ కోసం ట్రై చేస్తున్న నాని ఇంత వయొలెన్స్ తో సినిమాలు తీయడం అవసరమా అని ఫ్యాన్స్ ప్రశ్నిస్తున్నారు. ఇక నాని హిట్ 3 సినిమా మే 1న రిలీజ్ కానుండగా, ఈ సినిమా టాక్ ఎలా ఉంటుంది, ఫ్యామిలీ ప్రేక్షకులు థియేటర్స్‌కి వస్తారా అన్నది చూడాలి

## కే.సీతారాంపురం గ్రామంలో ఆర్వో వాటర్ ప్లాంట్ ప్రారంభించిన...... గ్రామ సర్పంచ్ చెన్నుబోయిన సీతా మహాలక్ష్మి



గన్నవరం, నియోజకవర్గం- ఇంచార్జ్ సురేష్ (శుభోదయం న్యూస్): బాపులపాడు మండలం కె,సీతారాంపురం గ్రామంలో ఆర్వో వాటర్ ప్లాంట్ పున ప్రారంభించిన గ్రామ సర్పంచ్ చెన్నుబోయిన సీత మహా లక్ష్మి, యంపీటీసీ వెంకటేశ్వరమ్మ, తెలుగుదేశం పార్టీ గ్రామ అధ్యక్షుడు చెన్నుబోయిన శివ నాగరాజు,పార్టీ ప్రధాన కార్యదర్శి ప్రొద్దుటూరి గంగరాజు,ఆచన వెంకటేశ్వరవు,సీనియర్ నాయకులు ఎన్నికెపల్లి శ్రీనివాసు రావు, చౌటుపల్లి భాగ్యరాజు,పల్లిపాముల రత్నం,చౌటపల్లి చిరంజీవి, జెనసేన గ్రామ పార్టీ ప్రెసిడెంట్ శ్రీనివాసరావు, చోదిమెళ్ళ దానియేలు గ్రామస్థులు కల్సి వాటర్ ప్లాంట్ను ప్రారంభించారు. ఈ ఆర్వో వాటర్ ప్లాంట్, కేవలం ఐదు రూపాయలకు ఎలాంటి కెమికల్స్ లేకుండా ప్యూరిఫై అయిన మంచి నీటిని కే సీతారాంపురం గ్రామ ప్రజలకు అందిస్తున్నామని పంచాయతీ కార్యదర్శి జి స్వాతి తెలిపారు.ప్రతి నెలకు ఒకసారి గన్నవరంలో నీటి శుద్ధతను పరీక్షించేందుకు తగిన చర్యలు తీసుకుంటామని, ఎప్పటికప్పుడు పరీక్షలు చేస్తూ అ పరీక్ష ఫలితాలను నోటీస్ బోర్డ్ లో కూడా పెట్టడం జరుగుతుందని,ఈ వాటర్ లో ఏమేమి ప్యూరిఫై అవుతున్నాయో తెలుపుతామని గ్రామపంచాయతీ కార్యదర్శి తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రముఖులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## అంపాపురం గ్రామ పంచాయతీ కార్యాలయాన్ని ప్రారంభించిన యార్లగడ్డ వెంకట్రావు




గన్నవరం, నియోజకవర్గం- ఇంచార్జ్ సురేష్ ( శుభోదయం న్యూస్), ఏప్రిల్ 16: కృష్ణాజిల్లా,గన్నవరం నియోజ కవర్గం ,బాపులపాడు మండలం అంపాపురం గ్రామం నూతన పంచాయతీ కార్యాలయమును ప్రారంభించిన గన్నవరం నియోజవర్గం శాసనసభ్యులు, ప్రభుత్వ విప్ యార్లగడ్డ వెంకట్రావు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూడాబీకేవీపీ రామచంద్రరావు సొంత గ్రామంలో రాజ్యసభ సభ్యుడిగా ఉన్నప్పుడు ఇచ్చిన నిధులతో నిర్మించిన నూతన పంచాయతీ కార్యాలయం



నేను ప్రారంభించడం సంతోషంగా ఉందని,గ్రామంలో ఉన్న చెరువును రన్నింగ్ ట్రాక్ గా అభివృద్ధి చేస్తాను,రాబోయే కాలంలో గన్నవరం నియోజకవర్గంలో అన్ని గ్రామాలను అభివృద్ధి చేస్తాం,అంపాపురం గ్రామం నుంచి గతంలో ఎన్నడూ లేని విధంగా 260 ఓట్లు నాకు మెజార్టీ వచ్చిన గ్రామమని,గన్నవరం నియోజకవర్గంలో కొన్ని గ్రామాలలో నాకు మెజార్టీ తక్కువ వచ్చాయని,మెజార్టీ తక్కువగా వచ్చాయి అని చూడను అన్ని గ్రామాలను సమానంగా అభివృద్ధి చేస్తానని,బాపులపాడు మండలం ఉమామహేశ్వరం లో స్మశానం కబ్జా చేసిన దుస్థితి ఉందనికబ్జా చేసిన వారిపై అధికారులకి సూచనలు ఇచ్చాను అది నిజమైతే తక్షణమే చర్యలు తీసుకోమన్నానని,గన్నవరం నియోజకవర్గంలో ఎంత పెద్ద వారైనా,ప్రభుత్వ ఆస్తిని కబ్జా చేసినట్లు అయితే వారు శిక్ష అర్హులేననిగతంలో గన్నవరం నియోజకవర్గంలో అక్రమ మైనింగ్ జరిగిన సంగతి మీకు తెలిసిందేనని,గన్నవరం నియోజకవర్గం లో రాబోయే కాలంలో సక్రమ మైనింగే గాని అక్రమ మైనింగ్ జరగనివ్వనని,జర్నలిస్టు సోదరుల ఇళ్ల స్థలాల గురించి శాసనసభలో ఎవరూ మాట్లాడకపోయినా జర్నలిస్టుల కోసం నేను మాట్లాడానని అన్నారు.

## ఉత్సాహంగా కొనసాగుతున్న బాపులపాడు ప్రీమియర్ లీగ్ గణేష్ బబ్లు, టోర్నమెంట్ నిర్వాహకులు



గన్నవరం, నియోజకవర్గం- ఇంచార్జ్ సురేష్ (శుభోదయం న్యూస్), ఏప్రిల్ 16: బాపులపాడు మండలం, హనుమాన్ జంక్షన్ విజయవాడ రోడ్ బైపాస్ లో గల క్రీడా ప్రాంగణంలో బాపులపాడు ప్రీమియర్ లీగ్ పేరుతో జనసేన యువ నాయకులు గణేష్ బబ్లు ఆధ్వర్యంలో బాపులపాడు పరిసర ప్రాంత గ్రామాల యువకుల కోసం, యువత చెడుత్రోవకు, చెడు వేసనాలకు పోకుండా ఉండేందుకు గాను ఈ బాపులపాడు ప్రీమియర్ లీగ్ పేరు మీద క్రికెట్ టోర్నమెంట్ పెట్టడం జరిగిందని, ఈ టోర్నమెంట్ను పురస్కరించుకొని కొంతమంది ప్రముఖులు, యువత అండగా నిలబడుతున్న తీరు మికిలి సంతోషాన్ని కలిగించిందని, భవిష్యత్తులో మరిన్ని క్రీడా, వివిధ సేవా కార్యక్రమాలు నిర్వహించడానికి నా వంతుగా జనసేన అధినేత, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్ స్ఫూర్తిగా ముందుంటానని అన్నారు. ఇప్పటికి 4 రోజులు నుంచి క్రికెట్ మ్యాచ్ జరుగుతున్నాయని ప్రతి మ్యాచ్ హోరాహోరిగా సాగుతుందని, ప్రతి మ్యాచ్లో మ్యాన్ ఆఫ్ ద మ్యాచ్ గా నిలిచినా క్రీడాకారునికి అవార్డు ఇవ్వడం జరుగుతుందని రోజుకు 3 మ్యాచ్ లు చొప్పున 6 జట్లు పోటీలో పాల్గొంటున్నాయి అని మొత్తం 30:జట్లు ఈ టోర్నమెంట్ లో పేర్లు నమోదు చేసుకున్నాయని, సెమీఫైనల్ మ్యాచులు మరింత రసవత్తరంగా సాగే అవకాశం ఉందని ఫైనల్ మ్యాచ్ లో గెలుపొందిన జట్లకు గన్నవరం నియోజవర్గం శాసనసభ్యులు, రాష్ట్ర ప్రభుత్వ వీప్ యార్లగడ్డ వెంకట్రావు చేతుల మీదుగా ప్రైజ్ మనీ, ట్రోఫీలను అందజేయడం జరుగుతుందని అన్నారు.




## : 114 మంది చిన్నారులకు భోజనం చేసే గిన్నెల వితరణ

బీర్కూర్, మండలం రిపోర్టర్ (శుభోదయం న్యూస్)కామారెడ్డి జిల్లా లయన్స్ క్లబ్ కార్యదర్శి మేకల విట్ఠల్ తల్లిదండ్రులు రాములు, గరవ్వల జ్ఞాపకార్థం బీర్కూర్ లో ఆరు అంగన్వాడీ కేంద్రాల్లోని 114 మంది

# గ్రామాల అభివృద్ధికి అందరూ సహకరించాలి : యార్లగడ్డ ప్రభుత్వ భూములు ఆక్రమిస్తే సహించేదిలేదు



గన్నవరం, నియోజకవర్గం- ఇంచార్జ్ సురేష్ (శుభోదయం న్యూస్), ఏప్రిల్ 16: గ్రామాల అభివృద్ధికి స్థానికులతో పాటు ఆయా గ్రామాల నుంచి పలు ప్రాంతాలకు ఉద్యోగనిమిత్తం వలస వెళ్లిన వాళ్ళు సహకరించాలని ప్రభుత్వ విప్ గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు పిలుపునిచ్చారు. బాపులపాడు మండలం అంపాపురం లో బుధవారం ఉదయం పర్యటించిన ప్రభుత్వ విప్,గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం ఎంపీ కెవిపి రామచంద్రరావు ఎంపీ నిధులు, గ్రామపంచాయతీ నిధులు రూ. 20లక్షలతో నూతనంగా నిర్మించిన గ్రామపంచాయతీ భవనాన్ని, జాతీయ ఉపాధి హామీ పథకంలో భాగంగా ఊర చెరువు గట్లు పటిష్టపరిచే కార్యక్రమాన్ని బుధవారం ఉదయం గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో యార్లగడ్డ మాట్లాడుతూ 2005 నుండి తనకు కెవిపితో పరిచయం ఉందని గుర్తుచేసుకున్నారు. గ్రామాభివృద్ధికి కెవిపి కృషి అభినందనీయమన్నారు. రాజకీయాలలో ఇమడ లేవు రాజకీయాలు వద్దని అప్పట్లో తనకు కేవిపి రామచంద్రరావు సలహా ఇచ్చినట్లు ఈ సందర్భంగా యార్లగడ్డ తెలిపారు. కోల్ ఇండియా చైర్మన్ను గన్నవరం అభివృద్ధికి నిధులు అడగ్గా సానుకూలంగా స్పందించినట్లు చెప్పారు. గ్రామాల అభివృద్ధి కి గ్రామస్తులు అందరూ సహకరించాలన్నారు. అంపాపురం గ్రామ ప్రజలకు ఏ అవసరం వచ్చినా ఆదుకుంటానని హామీ ఇచ్చారు. మల్లవల్లి పారిశ్రామికవాడలో మరో సంవత్సరంన్నర కాలంలో 300 పరిశ్రమలు ఏర్పాటు అవుతాయని వివరించారు. పారిశ్రామికవాడకు పక్కనే 470 ఎకరాలు ఎస్సైండ్ భూమి ఉండగా దాన్ని సేకరించాలని ప్రభుత్వానికి ప్రతిపాదనలు పెట్టినట్లు తెలిపారు. మల్లవల్లిలో అందరికి ఇల్లాస్థలాలు ఇస్తామని అభయం ఇచ్చారు. మల్లవల్లిలో సుప్రీం సొల్యూషన్స్ సంస్థ ఏర్పాటుకు ముందుకు వచ్చినట్లు పేర్కొన్నారు. గన్నవరానికి గత వైభవం కోసం అందరూ కలిసి పనిచేద్దామని పిలుపునిచ్చారు. ప్రజాసమస్యల పరిష్కారం కోసం శక్తివంచన లేకుండా కృషి చేస్తున్నానని సమస్యలు ఉంటే నేరుగా కలవాలని సూచించారు. రాజకీయాలు పక్కన పెట్టి గన్నవరం అభివృద్ధికి కృషి చేస్తున్నట్లు వివరించారు. తాను ఎమ్మెల్యేగా ఎన్నికైన తర్వాత ఇంతవరకు ఒక వైసీపీ నాయకుడు కార్యకర్త పైన కూడా పోలీస్ కేసు పెట్టలేదని కేసులు పెట్టే సంస్కృతి తనది కాదన్నారు. గన్నవరం ప్రజల ఆదరణ కు సదా కృతజ్ఞుడనై ఉంటానని తెలిపారు. గత ఎన్నికల్లో నియోజకవర్గం లో ఎస్సి ఓటింగ్ తనకే ఎక్కువ వచ్చిందని చెప్పారు. ప్రజా సమస్యల పరిష్కారంలో రాజీ పడే ప్రశ్నలేదని స్పష్టం చేశారు. నియోజకవర్గంలో ప్రభుత్వ భూములు అన్యాక్రాంతం కాకుండా కాపాడాల్సిన బాధ్యత అధికారులతో పాటు తన పైన ఉందన్న ఆయన ప్రభుత్వం ఆక్రమణలను తొలగించాలని అధికారులు ఆదేశించారు. పోలవరం ఏలూరు కాలువ అనుసంధానం ప్రక్రియ గత ప్రభుత్వం లో నిలిచిపోయిందని, తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రూ.37 కోట్ల నిధులతో ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపించగా అనుమతులు చివరి దశలో ఉందని, త్వరలో శంకుస్థాపన జరుగుతుందన్నారు నియోజకవర్గం లో 15వేల ఇళ్లపట్టాలు ఇస్తామని పునరుద్ఘాటించారు. ఏలూరు కాలువపై రామవరప్పాడు, ఎనికెపాడు, జక్కుల నెక్కలు గ్రామాల్లో వంతెనల నిర్మాణం కోసం ప్రతిపాదనలు పంపగా సీఎం సంతకాలు అయ్యాయని త్వరలో నిర్మాణాలు ప్రారంభం కానున్నట్లు ఎమ్మెల్యే యార్లగడ్డ వివరించారు. అంపాపురంలో సగం గ్రామానికి 9 గంటలు మాత్రమే విద్యుత్ సరఫరా అవుతుందని తమకు 24 గంటల విద్యుత్ సరఫరా అయ్యేలా చర్యలు తీసుకోవాలని, సుదీర్ఘకాలంగా ఉన్న ఈ సమస్యను పరిష్కరించాలని స్థానికులు యార్లగడ్డను కోరారు. సానుకూలంగా స్పందించిన యార్లగడ్డ 48గంటల్లో సమస్య ను పరిష్కారించాలని విద్యుత్ శాఖ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే డాక్టర్ దాసరి బలవర్ధనరావు టిడిపి నాయకులుదయాల రాజేశ్వరరావు, ముల్పూరి సాయికళ్యాణి, చిరుమామిళ్ల సూర్యం, కెవిపి సోదరులు కోటగిరి కృష్ణమోహన్, గ్రామ సర్పంచ్ కాకాని సంజయ్, డీసీ చైర్మన్ కొమ్మారెడ్డి రాజేష్, పుట్టా సురేష్, గుండపనేని ఉమప్రసాద్, వేములపల్లి శ్రీనివాసరావు, యాళ్ల శ్రీధర్, లింగం శ్రీధర్, చిన్నాల చిన్న తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే యార్లగడ్డ ఆదేశాల మేరకు ఐదు గంటల్లో సమస్య పరిష్కారం



గన్నవరం, నియోజకవర్గం- ఇంచార్జ్ సురేష్ (శుభోదయం న్యూస్), ఏప్రిల్ 16: గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు ఆదేశాల మేరకు ఏళ్ల తరబడి పెండింగ్లో ఉన్న విద్యుత్ సమస్యకు అధికారులు ఐదు గంటల్లో పరిష్కారం చూపారు. వివరాల్లోకి వెళితే బాపులపాడు మండలం అంపాపురం గ్రామంలోని సగం ఇళ్లకు రోజుకి కేవలం 9 గంటలు మాత్రమే విద్యుత్ సరఫరా అవుతూ ఉండటంతోపాటు విద్యుత్ సరఫరా హెచ్చుతగ్గులు వస్తుండటంతో స్థానికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఈ నేపథ్యంలో బుధవారం ఉదయం పంచాయతీ కార్యాలయం ప్రారంభోత్సవానికి గ్రామానికి వచ్చిన యార్లగడ్డ వెంకట్రావుకు స్థానికులు సమస్యను వివరించి, ఎన్నో ఏళ్లుగా తాము పడుతున్న ఇబ్బందులను తొలగించాలని విజ్ఞప్తి చేశారు. సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే ఈ సమస్యను రెండు రోజుల్లో పరిష్కరించాలని విద్యుత్ శాఖ వీరవల్లి ఏఈ మురళీకృష్ణను ఆదేశించారు. ఎమ్మెల్యే ఆదేశాల మేరకు వెంటనే రంగంలోకి దిగిన విద్యుత్ సిబ్బంది బుధవారం సాయంత్రానికి కొత్త లైన్లు వేసి సమస్యను పరిష్కరించారు. ఎన్నో ఏళ్లుగా పరిష్కారానికి నోచుకోని తమ సమస్యకు కేవలం ఐదు గంటల్లో పరిష్కరించిన ఎమ్మెల్యే ఆర్లగడ్డ వెంకట్రావుకు గ్రామస్తులు ధన్యవాదాలు తెలిపారు.

## విజనగరం స్మశాన వాటికకు న్యాయం చేయండి జిల్లా కలెక్టర్ జె వెంకట మురళీకి వినతి పత్రం



ఉమ్మడి గుంటూరు జిల్లా బ్యూరో చీఫ్ ఉప్పాల మురళి,(శుభోదయం న్యూస్) : బాపట్ల జిల్లా చీరాల వాడరేవు, పిడుగురాళ్ల జాతీయ రహదారి 167 ఏ విస్తరణ పనుల్లో కోల్పోయిన విజనగర కాలనీ స్మశానవాటిక స్థలం, అదేవిధంగా స్మశాన వాటికకు పోవుటకు రాకపోకలు కొనసాగించడానికి దారిని మంజూరు చేయుట గురించి'ఈరోజు బాపట్ల జిల్లా కలెక్టర్ కార్యాలయంలో బాపట్ల జిల్లా కలెక్టర్ వెంకట మురళి ని కారంచేడు బాధిత గ్రామమైన చీరాల మండలంలోని విజయనగర్ కాలనీ గ్రామపెద్దలు, ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు గ్రామస్తులు కలిసి స్మశానవాటికకు పోవుటకు దారి గురించి, నేషనల్ హైవే 167ఏ విస్తరణ పనుల్లో కోల్పోయిన స్మశాన వాటిక స్థలం అదేవిధంగా కోల్పోయిన గ్రామపంచాయతీ యొక్క చెరువు స్థలం కొరకు కలిసి వినతిపత్రం ఇవ్వడం జరిగింది.1985 జూలై 17న జరిగిన 'కారంచేడు దారుణ మారణకాండ ఘటన'



తర్వాత బాధితులకు చీరాల మండలంలో అప్పటి ప్రభుత్వాలు ప్రత్యేక చొరవ తీసుకొని విజయనగర్ కాలనీ గ్రామమును ఏర్పాటు చేసి,8 ఎకరాలు స్మశాన వాటికకు స్థలాన్ని కేటాయించడం జరిగింది. అయితే ఇటీవల కాలంలో ప్రతిపాదించబడిన ' ఓడరేవు- పిడుగురాళ్ల 167ఏ జాతీయ రహదారి' ఈ గ్రామం పక్కనుండి నిర్మాణం జరగడం వలన, విజయనగర కాలనీ గ్రామానికి చెందిన స్మశానవాటిక స్థలంలో చాలావరకు జాతీయ రహదారి నిర్మాణంలో కోల్పోవడం జరిగింది. దీనితో గ్రామ పెద్దలు, ఎమ్మార్పీఎస్ నాయకులు, గ్రామస్తులు జిల్లా కలెక్టర్ గారిని కలిసి స్మశాన వాటికలో కోల్పోయిన స్థలాన్ని మరొకచోట ఇప్పించాలని, అదేవిధంగా స్మశానం లోకి అంత్యక్రియలు జరపడానికి వెళ్ళడానికి,రాకపోకలు జరిపించడానికి దారిని(ఖానా) వదలాలని కోరడం జరిగింది. గ్రామస్తులు మాట్లాడుతూ ప్రస్తుతం నిర్మాణ పనులు వేగవంతంగా జరుగుతున్న కారణంగా వీలైనంత త్వరగా దారి విషయంలో చొరవ తీసుకోవాలని లేనిచో రహదారి నిర్మాణం జరిగాక దారి ఇవ్వడానికి అవకాశం ఉండదు కనుక అధికారులు తక్షణమే స్పందించి సంబంధిత అధికారుల ద్వారా సమస్యలను పరిష్కరించాలని కోరినారు.ఈ కార్యక్రమంలో విజయనగర కాలనీ గ్రామ పెద్దలు తేళ్ల లక్ష్మీ ప్రసాద్ , తేళ్ల దేవదానం, తేళ్ల ప్రసాద్, దుడ్డు ఏసు పాదం ఎం ఎస్ పి బాపట్ల జిల్లా అధ్యక్షుడు బుదంగుంట్ల లక్ష్మీ నరసయ్య మాదిగ , ఎమ్మార్పీఎస్ బాపట్ల జిల్లా అధ్యక్షుడు దుడ్డు వందనం మాదిగ, తాళ్లూరి రాజేష్, దుడ్డు వెంకటేశ్వర్లు ,చుండూరి రమేష్ బాబు, తేళ్ల రాంబాబు ,దుడ్డు విజయభాస్కర్ , నన్నిపాముల నాగేశ్వరరావు, చందోలు సురేష్ తదితరులు పాల్గొనడం జరిగింది.

## వరల్డ్ రికార్డ్ గిన్నిస్ బుక్ లో పేరు దక్కించుకున్న విల్సన్




ఉమ్మడి గుంటూరు జిల్లా,బ్యూరో చీఫ్ ఉప్పాల మురళి, (శుభోదయం న్యూస్): బాపట్ల జిల్లా కర్లపాలెం మండలం లోని దుండివారిపాలెం పంచాయతీ లోని బిడారుదిబ్బ గ్రామానికి చెందిన కట్టుపల్లి విల్సన్ బాబు, ప్రత్యూష దంపతుల పెద్ద కుమారుడు కట్టుపల్లి జోయెల్ విల్సన్ సంగీతంలో వరల్డ్ రికార్డ్ తో పాటు గిన్నిస్ బుక్ పేరు నమోదు చేసుకున్నాడు. గత 6 నెలల వ్యవధి కాలంలో అగస్టీన్ దండంగి సారధ్యంలో సంగీతం (క్రీ. బోర్డ్) లో మెలకువలు నేర్చుకున్నాడు. ఒకే సారి ప్రపంచంలో 18 దేశాల నుండి 1046 మంది సంగీత విద్వాంసులు ఒకేసారి మ్యూజిక్ ప్లే చేసి గిన్నిస్ లో పేరు లిఖిం చుకున్నారు. ఈ సందర్భంగా విద్యార్థి కట్టుపల్లి జోయెల్ విల్సన్ పలువురి ప్రశంసలు పొందుతున్నాడు,

## రన్ ఫర్ కార్యక్రమాన్ని విజయవంతం చేయండి : సంఘ పెద్దలు



ఉమ్మడి గుంటూరు జిల్లా,బ్యూరో చీఫ్ ఉప్పాల మురళి, (శుభోదయం న్యూస్): బాపట్ల పట్టణంలోని రోటరీ కళ్యాణ మండపం వద్ద గల ఎఫ్ డబ్ల్యు కోల్ నివాసంలో ఏర్పాటుచేసిన ప్రత్యేక కార్యక్రమంలో ఈనెల 19వ తేదీ శనివారం నిర్వహించబోయే రన్ ఫర్ జీసస్ విషమై క్రైస్తవ పెద్దలు మాట్లాడడం జరిగింది. 19వ తేదీ జరగబోయే రన్ ఫర్ జీసస్ కార్యక్రమాన్ని బాపట్ల పట్టణ రూరల్ పరిధిలో ఉన్న సంఘ కాపరులు, సంఘ పెద్దలు, ఆ యా సంఘాలకు వెళ్లే విశ్వాసులు, యవనస్తులు క్రైస్తవ నాయకులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని ఈ కార్యక్రమ నిర్వాహకులు ఎఫ్ డబ్ల్యు కోల్ కోరారు. ఈ కార్యక్రమం 19వ తేది ఉదయం 6 గంటలకు సూర్యలంక రోడ్డులో గల ఇండియన్ గ్యాస్ గోడౌన్ వద్ద నుండి ప్రారంభమై విజయలక్ష్మి పురం, కొత్తపేట, దగ్గు మాలపల్లి, విలియంబుత్ కాలేజ్, పెద్ద అంబేద్కర్ విగ్రహం, పాత బస్టాండ్, సీల్ రోడ్ సెంటర్, టీచర్స్ కాలనీ, మీదుగా సాగి సి బి జెడ్ చర్చి వద్ద ముగుస్తుందని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘ కాపరులు, ఆయా సంఘాల పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## ఎర్రగొండపాలెం మార్కెట్ యార్డు చైర్మన్గా చేకూరి సుబ్బారావు



ఎర్రగొండపాలెం, మండల రిపోర్టర్ - నారాయణ (శుభోదయం న్యూస్): యర్రగొండపాలెం నియోజకవర్గ నాయకులు ఎంతగానో ఎదురు చూసిన యర్రగొండపాలెం మార్కెట్ యార్డ్ చైర్మన్ పదవిని రాష్ట్ర ప్రభుత్వం యర్రగొండపాలెం మండల టీడీపీ అధ్యక్షులు చేకూరి సుబ్బారావు ని నియమించింది. ఈ సందర్భంగా ఈ పదవి ఇచ్చినందుకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మంత్రి నారా లోకేష్ పవన్ కళ్యాణ్ యర్రగొండపాలెం నియోజకవర్గ టీడీపీ ఇంచార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు కి ధన్యవాదములు తెలిపారు. ఈ సందర్భంగా కూటమి కేడర్ లో నూతన జోష్ నెలకొంది, కష్టానికి తగిన గుర్తింపు ని ఎరిక్షన్ బాబు కల్పించారని కేడర్ హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## ఆర్డినెన్స్ ద్వారా మాలలకు అన్యాయం జరిగితే ఊరుకోం రాష్ట్ర మాల ఉద్యోగుల సంఘం అధ్యక్షులు టి అశోక్ బాబు వెల్లడి



టంగుటూరు మండల రిపోర్టర్ వెంకటేశ్వర్లు టి (శుభోదయం న్యూస్) : ఆర్డినెన్స్ ద్వారా మాలలకు అన్యాయం జరిగితే ఊరుకునేది లేదని రాష్ట్ర మాల ఉద్యోగుల సంఘం అధ్యక్షులు తుళ్లిబిల్లి అశోక్ బాబు అన్నారు. బుధవారం టంగుటూరులో జరిగిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ చేస్తూ ఆంధ్రప్రదేశ్లో ప్రభుత్వం ఆర్డినెన్స్ జారీ చేయడాన్నితీవ్రంగా వ్యతిరేకిస్తున్నామన్నారు. పెరిగిన జనాభాకు అనుగుణంగా రిజర్వేషన్ శాతాన్ని పెంచాలని ప్రైవేట్ రంగాల్లో రిజర్వేషన్ కల్పించాలన్నారు. రిజర్వేషన్ వర్గీకరణ ద్వారా మాల మాదిగల మధ్య చిచ్చుపెట్టి తమాషా చూడడం దుర్మార్గమన్నారు. తద్వారా మాలల భవిష్యత్ ప్రశ్నార్థకమవుతుందని ఆయన ఆవేదన వ్యక్తం చేయడం జరిగింది. సుప్రీం కోర్ట్ చెప్పిన నిబంధనలను ప్రభుత్వం అనుసరించకుండా సరైన జనాభా లెక్కలు తీయకుండా రాష్ట్ర ప్రభుత్వం వ్యతిరేకంగా వ్యవహరించడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. ఇదిలా ఉండగా కౌన్సిల్లో చట్టం కాకుండా దొడ్డిదారిన ఆర్డినెన్స్ తీసుకురావడం మాలలపై ఈ ప్రభుత్వానికి ఉన్న ద్వేషం అర్థమవుతుందన్నారు. వర్గీకరణ పేరుతో చట్టం చేయకుండా రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రభుత్వం ఆర్డినెన్స్ చేయడం మాదిగలను కూడా మోసం చేయడమేనన్నారు. న్యాయస్థానాల ద్వారా ప్రభుత్వం ఇచ్చిన ఆర్డినెన్సు తక్షణమే ఉపసంహరించుకోవాలన్నారు. లేకుంటే మాలల సత్తా ఏమిటో రాబోవు స్థానిక ఎన్నికల్లో ఓటు ద్వారా చూపిస్తామని అశోక్ బాబు హెచ్చరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో రిపబ్లిక్ పార్టీ ఆఫ్ ఇండియా రాష్ట్ర అధ్యక్షులు దాసరి చెన్నయ్య ప్రకాశం జిల్లా మాలల జేఏసీ నాయకులు ఏడుకొండలు రాష్ట్ర మాల జేఏసీ గౌరవ సలహాదారులు పాలేటి కోటేశ్వరరావు అంబేద్కర్ యువజన సంఘం నాయకులు ఏడుకొండలు శాంతారావు లక్ష్మణరావు కృష్ణయ్య బాల కోటయ్య తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది.

## బాలికల వసతిగృహాన్ని మరోచోట నిర్మించాలని వినతి పత్రాలు అందజేత..



ఎర్రగొండపాలెం, మండల రిపోర్టర్ - నారాయణ (శుభోదయం న్యూస్): వై.పాలెం పట్టణంలోని జిల్లా పరిషత్ హై స్కూల్ ప్రాంగణంలో బాలికల వసతి గృహాన్ని నిర్మించాలని ప్రభుత్వం నిర్ణయించిందని. ఈ విషయంపై ఇటు విద్యార్థులకు అటు ప్రజలకు ఇబ్బంది కలగకుండా పునరాలోచన చేసి ఆ వసతి గృహాన్ని మరొకచోట నిర్మించే విధంగా చర్యలు తీసుకోవాలని ప్రెస్ క్లబ్ సభ్యులు కోరారు. బుధవారం ప్రెస్ క్లబ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో వివిధ మండల స్థాయి అధికారులను కలిసి ఈ మేరకు వినతి పత్రాన్ని ప్రెస్ క్లబ్ సభ్యులు అందజేశారు... ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...ప్రభుత్వం ఆధ్వర్యంలో మండలంలో జరుగుతున్న అభివృద్ధిని స్వాగతిస్తున్నామని అన్నారు.. పట్టణ ప్రజలు ఉదయం సాయంత్రం వాకింగ్ ట్రాక్ గా క్రీడా ప్రాంగణాన్ని ఉపయోగించుకుంటున్నారని తెలిపారు.విద్యార్థులు శారీరిక దారుఢ్యం, ఉల్లాసానికి , మానసిక ప్రశాంతతను పెంచుకోవడానికి, క్రీడలు ఆడుకోవడానికి ఈ ప్రాంగణం ఎంతో ఉపయోగపడుతుందని తెలియజేశారు. కాబట్టి అధికారులు ఈ విషయం మీద తగిన శ్రద్ధ వహించి విద్యార్థులకు, పట్టణ ప్రజలకు, చదువుకుంటున్న బాలికలకు ఇబ్బంది కలగకుండా మంచి వాతావరణంలో బాలికల వసతి గృహాన్ని నిర్మించాలని ప్రెస్ క్లబ్ సభ్యులు తెలిపారు.

## జిల్లా ఆర్యవైశ్య సంఘం ఉపాధ్యక్షుడిగా పందిటి హరీష్



పామూరు మండల రిపోర్టర్ బండి రమేష్ (శుభోదయం న్యూస్): ప్రకాశం జిల్లా ఆర్యవైశ్య సంఘం ఉపాధ్యక్షుడిగా పామూరు పట్టణానికి చెందిన ఆర్యవైశ్య నాయకుడు పందిటి హరీష్ ను ప్రకాశం జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు కోట హనుమంతరావు నియమించాడు. ఈ సందర్భంగా ఆర్యవైశ్య మహాసభ ఆర్గనైజింగ్ సెక్రటరీ పల్లపోతు వెంకటేశ్వర్లు మాట్లాడుతూ యువకులు, ఉత్సాహవంతుడైన హరీష్ ను ప్రకాశం జిల్లా ఆర్యవైశ్య సంఘం ఉపాధ్యక్షుడిగా నియమించడం మంచిదని అన్నారు. యువకులు ఆర్యవైశ్య సంఘాల్లోకి రావడం ఆర్యవైశ్య సమాజానికి మంచి జరుగుతుందని అన్నారు. తనను ఉపాధ్యక్షుడుగా నియమించిన జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు కోట హనుమంతరావుకు, ఆర్యవైశ్య మహాసభ ఆర్గనైజింగ్ సెక్రెటరీ పల్లపోతు వెంకటేశ్వర్లుకు, ఆర్యవైశ్య జిల్లా సంఘానికి, పామూరు మండల ఆర్యవైశ్యులకు హరీష్ ధన్యవాదాలు తెలిపారు. ఆర్యవైశ్యులకు సేవలందించడంలో తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఆర్యవైశ్యులు హరీష్ కు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఆర్యవైశ్య సంఘ ప్రధాన కార్యదర్శి ఆకుతోట శ్రీనువాసులు, ఆర్గనైజింగ్ సెక్రెటరీ మువ్వల శ్రీనివాసులు, ఆర్యవైశ్య మీడియా చైర్మన్ చక్కా వెంకట కేశవరావు, గోప్ట్ రామారావు తదితరులు పాల్గొన్నారు.

## మైనారిటీ సెల్ అధ్యక్షుడు షేక్ గయాజ్ ను పరామర్శించిన ఇంచార్జి దద్దాల



పామూరు మండల రిపోర్టర్ బండి రమేష్ (శుభోదయం న్యూస్): పామూరు పట్టణానికి చెందిన వైయస్ఆర్ సీపీ మైనారిటీ సెల్ నియోజకవర్గ అధ్యక్షుడు షేక్ గయాజ్ ఇటీవల అనారోగ్యానికి గురై శస్త్రచికిత్స చేయించుకుని విశ్రాంతి తీసుకుంటున్నారు..ఈ విషయం తెలుసుకున్న కనిగిరి వైసీపీ ఇంచార్జి దద్దాల నారాయణ యాదవ్ గారు పామూరు మండల నాయకులతో కలిసి బుధవారం గయాజ్ నివాసానికి వెళ్లి పరామర్శించారు..ఆయన ఆరోగ్య పరిస్థితులపై ఆరాతీసి త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.. ఈ సందర్భంగా ఇంచార్జి దద్దాల నారాయణ యాదవ్ మాట్లాడుతూ వైయస్ఆర్ సీపీ నాయకులకు, కార్యకర్తలకు అన్ని వేళలా అందుబాటులో ఉండి అండగా ఉంటామని పేర్కొన్నారు..వారు మండల పార్టీ అధ్యక్షులు గంగసాని హుస్సేన్ రెడ్డి,వైస్ సర్పంచ్ యాదల సాయి కిరణ్,సీనియర్ నాయకులు కల్లూరి రామిరెడ్డి,గట్ల విజయభాస్కర్ రెడ్డి,అంబటి కొండారెడ్డి, షేక్ చాంద్ బాషా,షేక్ నాయబ్ రసూల్, జొన్నలగడ్డ గోవిందయ్య,తుపాకుల ఆంజనేయులు రెడ్డి, తాతపూడి రాము, %వీ%80 నాయబ్ రసూల్,ఇర్రి కృష్ణారెడ్డి,పిన్నిక రత్తయ్య,రేగలగడ్డ నాగరాజు, బద్రిస్వామి రంగారెడ్డి,పోతుల రమేష్, గాజుల్లపల్లి శ్రీనివాసులరెడ్డి, మంచికంటి మధు, పబ్బిత్తి సూరి, దర్శి సుబ్రహ్మణ్యం,చల్లా సుబ్బారావు, ఆవుల భాస్కర్ రెడ్డి, సైకం స్వర్ణ ఏడుకొండలు రెడ్డి,రసూల్ ఖాన్, థమ్సప్ మాభాష, పాలేటి ప్రేమ్ కుమార్,మర్రిరాజు, షేక్ కాలేషా, మితికాల బాలకృష్ణ, గురుస్వామి, తమ్మినేని శివరామిరెడ్డి, చింతలపూడి మల్లికార్జున రెడ్డి,మద్దెల హరీష్,బాల బ్రహ్మ చారి, బత్తుల పుల్లయ్య,సయ్యద్ షంషూర్,షేక్ నాగూర్ బాష, షేక్ వసీమ్, షేక్ ఖాజా, లుక్ రసూల్, ఈర్ల శ్రీను, కంటూ కేశవ, మోటు తదితరులు పాల్గొన్నారు...

## వాహనాలు తనిఖీ చేస్తున్న సర్కిల్ ఇన్స్పెక్టర్ భీమా నాయక్



పామూరు మండల రిపోర్టర్ బండి రమేష్ (శుభోదయం న్యూస్): ఈమధ్య ప్రకాశం జిల్లాలో జరుగుతున్న వరుస దొంగతనాలపై జిల్లా ఎస్పీ ఏ ఆర్ దామోదర్ ఐపీఎస్, కనిగిరి డి.ఎస్.పి సాయి ఈశ్వర్ యశ్వంత్ గార్ల ఆదేశాల మేరకు పామూరు సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎం బీమా నాయక్ గారి ఆధ్వర్యంలో ముమ్మరంగా జరుగుతున్న వాహనాల తనిఖీలు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ దొంగతనాల పట్ల ప్రజలకు అప్రమత్తంగా ఉండాలని, అపరిచిత వ్యక్తులు ఎవరైనా మీ ప్రాంతాలలో సంచరిస్తుంటే వెంటనే స్థానిక పోలీసులకు సమాచారం ఇవ్వాలని ఆయన సూచించారు. కొత్త వాహనాలు సంచరిస్తున్న స్థానికులు గమనిస్తూ ఉండాలని అన్నారు. ప్రజలు స్థానిక పోలీసులతో అనుసంధానమై ఎప్పటికప్పుడు సమాచారం అందివ్వాలని ఆయన తెలిపారు.

## అనంతపురం ఎంపీడీవో కార్యాలయంలో సమాచార హక్కు చట్టంపై అవగాహన




అనంతపురం, శుభోదయం న్యూస్: అనంతపురం ఎంపీడీవో కార్యాలయ పరిధిలోని సచివాలయ కార్యదర్శులకు పంచాయతీ కార్యదర్శులకు సమాచార హక్కు చట్టంపై అవగాహన కల్పించుటకు ఏర్పాటుచేసిన సమావేశమునకు ఎంపీడీవో గారు అధ్యక్షత వహించగా ఎంపీడీవో కార్యాలయ ఈఓఆర్డి మరియు అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ సమాచార హక్కు పరిరక్షణ సంఘం జిల్లా అధ్యక్షుడు %ూా%. హెూన్నురప్ప జిల్లా ఉపాధ్యక్షులు కోటేగంటి నబి రసూల్ హుస్సేన్ పీరా (తాళ్ల పొద్దుటూరు) మరియు అనంత కుమారి ఐక్యవేదిక నుండి అల్తాఫ్ పాల్గొనడం జరిగింది కార్యక్రమానికి సంబంధించి ఏ. హెూన్నూరప్ప జిల్లా ఉపాధ్యక్షులు కోటేగంటి నబి రసూల్ మాట్లాడుతూ సమాచార



హక్కు చట్టం ఏర్పాటు గురించి సమాచారం హక్కు చట్టం యొక్క ప్రాముఖ్యత గురించి ఏమేమి సమాచారం అడగవచ్చు ఏమేమి సమాచారం అడగకూడదు సమాచార హక్కు అనగానేమి మొదలగు విషయాలన్నీ సవివరంగా వివరించడం జరిగింది అనంతరం సభ్యులు అడిగిన ప్రశ్నలన్నింటికీ సమాధానాలు చెప్పడమే కాకుండా ప్రతి ఒక్కరికి సమాచార హక్కు చట్టం పుస్తకములను మరియు కరపత్రములను ఉచితంగా పంపిణీ చేయడం జరిగింది కార్యక్రమానికి అధ్యక్షత వహించిన దివాకర్ గారు మాట్లాడుతూ సమాచార హక్కు చట్టం గురించి సభ్యులకు సవివరంగా వివరించిరుచట్టాన్ని సక్రమంగా చెప్పినందుకు సమావేశమునకు హాజరైన సభ్యులందరూ సంతోషం వ్యక్తం చేశారు.

